

8 9

# సీట్ నెంబర్ నైన్

**తాడిమళ్ళ రామకృష్ణ**

బస్సుస్టాండులో రిక్షాదిగాను.

టైం ఎనిమిదవుతోంది.

తెనాలినుంచి హైదరాబాదువెళ్ళే బస్సు రావటానికి ఇంకా పదిహేను నిముషాలు టైముంది.

పెళ్ళి తతంగం ఇంకో పదినిముషాలు చూసొచ్చినా బావుండును అనిపించింది.

నేను అటెండ్ అవ్వాల్సిన సెమినార్ పోస్టు పోన్ అయివుంటే ఇంకోరోజు గుంటూర్లో గడిపే అవకాశం దొరికేది.

నా పక్కన కూచోవాలంటే బెరుకుగా ఉంది కాబోలు డ్రైవరుపక్క ఉండే ఒంటరిసీట్లో కూర్చున్న ఆయన్ని అడిగింది ఎక్స్ఛేంజికి ఎక్కడ ఆయన ఒప్పుకుంటాడో అని నా మనసు కీడు శంకించింది వెంటనే దేవుణ్ణి తలుచుకున్నాను. దేవుడు కరుణామయుడు.

"అయినా, తప్పదు. ఉద్యోగం అన్నాక కొన్ని సరదాలు చంపుకోవాలి!"

స్టాండులో జనంరద్దీ బాగానేఉంది.

వచ్చేబస్సులు వస్తుంటే, వెళ్ళేబస్సులు వెళ్తున్నాయ్.

నేను ప్రయాణం చెయ్యవల్సిన బస్సు తెనాలినుంచి రానేవచ్చింది.

చేతిలో ఉన్నది చిన్న బ్రీఫ్ కేసే అయినా, మనసు బావుండక బరువుగా అనిపించింది.

లోపలికి ఎక్కేను.

ఒక్కసీటు తప్ప అన్నిసీట్లు నిండుగా వున్నాయ్.

డీలక్స్ బస్సేమో, నిండుగానే కనిపించింది.

నా సీటు నెంబరు చూసుకొన్నాను.

తొమ్మిది!

నా జీవితంలో ఎన్నో రకాలుగా అదృష్టాన్ని ప్రసాదించిన నా ఫేవరేట్ నెంబరు తొమ్మిది.

ఆ ఖాళీగాఉన్న నైన్ నెంబరు సీటు-నాదే.

ఒక్కసారిగా నాలో చైతన్యం కలిగినట్టయింది.

అప్పటివరకూ మొద్దుబారిన మనసులోకి హుషారు పంపయింది.

ఆనందంతోపాటు కలిగినకంగారు ఒళ్ళంతా పాకింది. అందుకు గుర్తుగా బ్రీఫ్ కేస్ ని పట్టుకున్న వేళ్ళు గట్టిగా బిగుసుకున్నాయ్.

నెంబర్ నైన్ నాకు మళ్ళీ ఫేవరే చేసింది.

ఇలాంటి అదృష్టం ఎన్నోసార్లు కోరుకున్నాను.

ఎన్నేళ్ళ నిరీక్షణ!

అందమైన అమ్మాయి పక్కన కూర్చుని ప్రయాణం చెయ్యాలన్న తనకోరిక ఇప్పుడు నెరవేరబోతోంది.

"థాంక్ యూ వెరీమచ్ దేవుడూ!

నాలోని ఆనందం నా మొహంలో చదివింది గామోలు-సర్దుకుని కూర్చుంది-ఆ అందం.

బ్రీఫ్ కేస్ పైనపెట్టు. చిన్న ట్యూబ్ లైటు వెలుగులో ఆ అమ్మాయిని తీరిగ్గా చూశాను.

"కోలమొహం"

"వెడల్పాటి కళ్ళు"

"కవ్వించేముక్కు"

"చిన్న నోరు"

"అందంగా దిద్దిన ఎర్రటిబొట్టు"

"సగం సీటుతో సరిపెట్టుకోగలిగిన స్లిమ్ నెస్"

"వయసు పద్దెనిమిది మించదు" నిర్ధారణకి వచ్చేసాను.

"మరీ సన్నగాలేదు?" మనసు ఉండబట్టలేక గొణిగినట్టనిపించింది.

"అందం అందమే!" నేను సరిపెట్టుకొన్నాను.

* * *

నా పక్కన కూచోవాలంటే బెరుకుగా ఉంది కాబోలు డ్రైవరుపక్క ఉండే ఒంటరిసీట్లో కూర్చున్న ఆయన్ని అడిగింది ఎక్స్ఛేంజికి.

ఎక్కడ ఆయన ఒప్పుకుంటాడో అని నా మనసు కీడుశంకించింది.

వెంటనే దేవుణ్ణితలుచుకున్నాను.

దేవుడు కరుణామయుడు.

ఆ మహానుభావుడు 'నో' అన్నట్టున్నాడు. తిరిగొచ్చి తనసీట్లో కుదించుకుని కూర్చుండిపోయింది అమ్మడు

"హమ్మయ్యా! అనుకున్నాను.

"గుడ్" అనుకుంది మనస్సు.

బస్సు కదిలింది.

* * *

బెజవాడలో ఆగలేదు బస్సు.

బ్యారేజ్ దగ్గర్నుంచే 'టరన్' తీసుకొని హైదరాబాదు రోడ్డెక్కింది.

మెత్తగా కదుల్తోంది బస్సు.

గాలిలో తేలుతోంది మనస్సు.

ఆలోచనలు.

బోలెడన్ని ఆలోచనలు.

గాలిలో తేల్చే ఆలోచనలు.

ఒంటిని తేలికపర్చే ఆలోచనలు.

బస్సు ఇచ్చిన కుదుపుతో ఆలోచనలకు బ్రేకులు పడ్డాయ్!

కిటికీ లోంచి బయటకు చూసాను.

చుట్టూ చీకటిగా ఉంది.

బెజవాడ దీపాలు దూరం అవుతున్నాయ్.

"హైదరాబాద్ వెళ్తున్నారా?"

చిన్నగా అడిగాను ఆమె కేసి చూస్తూ.

అప్పటి వరకు కిటికీని చూస్తున్న ఆమె నా వైపు తిరిగింది.



దగ్గరగా కూర్చోవటం వల్ల గామోసు చీకట్లో కూడా చురుగ్గా కనిపిస్తున్నాయ్ ఆమె కళ్ళు.

"అవును" అంది. ఇంక ఏమైనా అడగాలా ? అన్న భావంకూడా మెదిలినట్టయింది ఆమె చూపులో.

"మీది హైదరాబాదా ?"

"తెనాలి" పొడిగా ఉంది జవాబు.

నా కళ్ళలోకి సూటిగా చూస్తోంది.

ఆ చూపుకి కొంచెం జంకాను నేను.

అయినా మాటలు పొడిగించాలి.

ఆమెతో నేస్తం చెయ్యాలి !

చక్కటి అవకాశం అది. ఇటువంటి అవకాశాలు అరుదుగా వస్తాయి ఎవరికయినా.

"ఉద్యోగం చేస్తున్నారా ?"

ఆమెలోని చురుకుచూపు చూస్తుంటే గ్యారంటీగా చేస్తూనే ఉండొచ్చు అనుకున్నాను.

నాకు సమాధానం గాలేదు గాని, ఆమెకి దగ్గు వచ్చింది. కిటికీ వైపు తిరిగి నోటికి రుమాలు అడ్డు పెట్టుకొంది.

పెదాలు తుడుచుకుంటూ అంది "లెక్చరర్ గా చేస్తున్నాను—తెనాలి కాలేజీలో"

మళ్ళీ దగ్గుతెర అడ్డు వచ్చింది. ఆమె మాటల మధ్య. తమాయించుకొని తిరిగి అంది "పొలిటిక్స్ సబ్జెక్ట్"

"సారీ నా వైపు తిరగకుండానే మళ్ళీఅంది.

ఉప్పొంగిపోయాను.

ఎంత వినయం.

ఎంత ఎటికెట్!



నా మనసు ఉరకలేస్తోంది.

ఆమెతో స్నేహం అయినట్టే! పర్వాలేదు ఇంక!

గమ్యం చేరేవాకా మాట్లాడవచ్చు.

బస్సు మలుపు తిరిగింది గామోలు, పక్కకి ఒరిగాను.

తగిలీ తగలనట్టు ఆమెకు తగిలింది నా భుజం.

'సారీ' అన్నాను—సభ్యత కోసం మనసులో ఆనందిస్తూనే-ఆమె స్పర్శకి సర్దుకొని కూర్చుని అడిగాను హైదరాబాదు ఎందుకు వెళ్తున్నారు?" మళ్ళీ దగ్గింది.

ఈసారి కొంచెం ఎక్కువసేపు.

నాకు చిరాకనిపించింది.

మళ్ళీ 'సారి' అంది.

"ఇందుకే" అని కూడా అంది.

ఆశ్చర్యంగా చూశాను.

"రెండు నెలలనుంచి విపరీతంగా దగ్గు వస్తోంది. - తెరలు తెరలుగా.

నా స్నేహితురాలు డాక్టరు. చెకప్ చేయిస్తాను రమ్మంటే వెళ్తున్నా టి.బి ఏమోనని అనుమానంగా ఉంది."

మాట పూర్తికాకుండానే మళ్ళీ దగ్గు వచ్చింది.

ఈసారీ మరీ ఎక్కువసేపు.

ఒక్కసారిగా నాలో నీరసం ప్రవహించింది.

నీరయిపోయింది మనసు.

అప్పటిదాకా పొంగిపోయిన నా మనసు-చల్లబడిపోయింది.

ఆలోచనలు...

ఆమె గురించిన ఆలోచనలు...

చల్లబడిన ఆలోచనలు...

'ఇంత చిన్న వయస్సులో అంతపెద్ద జబ్బా! కాదు టి. బి.

కాకపోవచ్చు. కాకూడదు. మామూలు దగ్గయితే బావుండును.

పాపం! టి.బి. వచ్చిన వాళ్ళు విపరీతంగా దగ్గుతుంటారని ఎవరో అనగా విన్నాను. అదే కారణంగామోలు— ఆమె అంత సన్నగా, నీరసంగా ఉండటానికి!

సీటు వెనక్కి వాలాను.

వాలుగా ఆమెని చూశాను మళ్ళీ.

'ఎంత లీకగా ఉంది. ఇంత దగ్గుతో ఎలా వెళ్తోంది క్లాసులకి.

పైగా లెక్చరర్ కూడా. గంటల తరబడి మాట్లాడుతూనే ఉండాలి. అలసిపోతూ ఉండాలి.'

కళ్ళు మూసుకున్నాను.

నాలో హుషారంతా ఆవిరి అయిపోయింది.

నా మొదటి అనుభవంలోనే ఇంత విషాదం ఎదురవుతుందని అనుకోలేదు.

బరువెక్కిన ఆలోచనలు బస్సు కుదుపులకి నిద్రలోకి జారిపోయాయ్!

* * *

మధ్యమధ్యలో మెలకువ వస్తూనే ఉంది నాకు. వచ్చినప్పుడల్లా బస్ ఎంత త్వరగా హైదరాబాద్ చేరుతుందా. ఎప్పుడు బస్ దిగి ఆమెకి దూరమవుతానా అని ఎదురుచూడ సాగాను.

చివరకు బస్ హైదరాబాద్ నగరంలో ప్రవేశించింది. ఆమె తనపర్సులోనుంచి ఓ కాగితం బయటకులాగి పెన్నుతో ఏదో రాయసాగింది.

బస్సు ఎలైటింగ్ స్టాండ్‌లో కొచ్చేసింది.

అందరూ నిద్రమత్తులోంచి బయటపడి



## గొడుగు

"మీ గొడుగుఎప్పట్నుంచి కనబడటం లేదు?" అడిగాడు ఇనస్పెక్టర్ గుర్నాధాన్ని.

"వర్షం పోగానే ముడుద్దామనుకున్నప్పట్నుంచీ..." చెప్పాడు గుర్నాధం.

—ఎ.ఆర్. ప్రభావతి (విజయవాడ)

బస్ దిగసాగారు.

నేను లేచి మంచునేసరికి ఆమె సన్నగాపిలిచింది.

"చూడండి. ఇది మీకే రాశాను..."

అంటూ కాగితం చేతిలో పెట్టింది.

"కొంప తీసి తనే నన్ను లవ్ చేసిందేమో! దేవుడా ఇవ్వక ఇవ్వక టి. బి పిల్ల ప్రేమనా నాకిచ్చావ్! నాకు మతి చెడిపోయింది దేవుడూ! అనుకొని ఆటో ఎక్కాను. ఆమె అప్పటికే బస్ స్టాండ్ వదిలింది-ఆటోలో.

ఆత్రంగా కాగితం విప్పాను.

"హీరోగారు,

నా పక్కన ఖాళీగా ఉన్న సీట్లో ఎవరు కూర్చుంటారో అని తెనాలి నుంచి భయపడుతూనే ఉన్నాను. గుంటూరులో మీరు వచ్చి కూర్చునేసరికి— ఏం చెయ్యాలో అర్థంకాలేదు. ఒకసీట్లో కూర్చున్న ఆడపిల్లతో పక్కన కూర్చున్న మగాడు ఎలా ప్రవర్తించగలడో, నేను ఊహించగలను. అడిగిన ప్రశ్నకు జవాబే చెప్పినాకూడా, ఆ పిల్ల మీద 'తేలిక' అభిప్రాయం ఏర్పరుచుకొని చనువు తీసికోగలిగే మగబుద్ధి మీలో కూడా ఉండకపోదు. అందుకే మిమ్మల్ని దూరంగా ఉంచేందుకు నన్ను నేను రక్షించుకొనేందుకు చిన్న నాటకం ఆడి మిమ్మల్ని తెరవెనుక ఉంచగలిగాను ఎక్కువసేపు దగ్గు నటించి,టి.బి.అని నమ్మించగలిగాను. పర్పస్ సర్వ్ అయిందన్నదానికి నిదర్శనం-మీరు బుద్ధిగా నాకు దూరంగా కూర్చోవటం-బస్ ఇక్కడికి చేరేవరకూ. లేకపోతే బస్‌లో ఎంత ఇబ్బందయినా కలిగేది నాకు. నిజానికి హైద్రాబాద్‌లో నేను వెళ్ళింది స్నేహితురాలి కోసం కాదు-మా బావ దగ్గరకు. ఈ చిన్న షాక్‌లోంచి మీరు తొందరగా కోలుకోవాలి అని ప్రార్థిస్తూ... బై...బై...అప్పటికే ఆటో మాఇల్లుదాటి ఓ కిలోమీటరు ముందు కొచ్చేసింది. ❋

